విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, అక్టోబరు 2024

దోచుకో-దాచుకో అడిగే వారెవ్వారు..
ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-శింగనమల: దుకాణంముందర ఓ రేటు పట్టిక, దుకాణం లోపల మరో రేటు. పండగ పూట ప్రజలు, వినియోగదారులను దోచుకుంటున్న గాయత్రి ఆయిల్ మిల్లు యాజమాన్యం..పట్టించుకోని ప్రభుత్వ అధికారులు. వివరాల్లోకెళ్తే బుక్కరాయ సముద్రంలో గాయత్రి ఆయిల్ మిల్ యాజమాన్యం పేదల జేబులకు తూట్లు పొడిచి జేబులు నింపుకుంటున్నారు. పండగ పూట వంటనూనె ధరలు పెరగడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ప్రజలకు వంట నూనెలు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే బుక్కరాయసముద్రం షిరిడి సాయి కళ్యాణమండపం వద్ద గాయత్రి మిల్లు యాజమాన్యం బయట ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేసి లోపల ఇష్టానుసారం ధరలు పెంచి విక్రయిస్తోందని . ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ప్రజాధనం లూటి చేస్తోందని, సివిల్ సప్లై అధికారులు ఇలాంటి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు యాజమాన్యానికి కొమ్ము కాస్తూ వాటాలతో సరిపెట్టుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజలు వాపోతున్నారు, ఇలాంటి పై వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి
ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-ఉరవకొండ: శ్రీసత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్లబొమ్మినిపల్లి గ్రామంలో అత్త ,కోడలిపై అత్యాచారానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ పొట్టకూటి కోసం వచ్చిన అత్తాకోడళ్లపై భర్తలను కట్టివేసి వారి కళ్ళు ముందే గ్యాంప్‌రేప్‌కు పాల్పడిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఇది అత్యంత బాధాకరమన్నారు. నిందితులను గుర్తించి వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై అత్యాచారాలు వరుసగా జరుగుతున్నప్పటికీ అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళల భద్రత గురించి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఇన్ని వరస సంఘటనలు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు విఫలమయ్యాయని రాష్ట్రంలో మహిళలు,చిన్నారులపై జరుగుతున్న సంఘటనలపై కేంద్ర ప్రభుత్వం మరియు మానవ హక్కుల, మహిళా కమిషన్ సంఘాలు కూడా స్పందించాలని ఎమ్మెల్సీ విజ్ఞప్తి చేశారు. నల్ల బొమ్మిని పల్లి బాధ్యత కుటుంబాని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి అండంగా నిలబడి ధైర్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

రహదారిపై వరినాట్లు నాటిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఆర్అండ్‌బి ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి అడుగులోతు వర్షం నీరు నిలబడడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడం చూసిన సీపీఐ శ్రేణులు ఇంజనీర్లకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకపోవడంతో నిరసనకు దిగారు. బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామ సమీపంలో రహదారిపై గుంతలు ఏర్పడి నీళ్లు నిల్వ ఉండడంతో శనివారం దసరా పండుగ రోజు సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు నాయక్ నేతృత్వంలో గ్రామస్తులు వరినాట్లు నాటారు. దశాబ్ద కాలంగా కళ్యాణదుర్గం నుండి కన్నేపల్లి వరకు రహదారి బాగు చేయలేని ప్రజాప్రతినిధులు ఇంజనీర్ల పనితీరుకు నిరసనగా ఆందోళన చేస్తున్నామని వారు తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నా రహదారి మాత్రం బాగు చేయలేదని నాగరాజు నాయక్ ఆవేదన చెందారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పనిచేసిన ఉషశ్రీ చరణ్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ప్రస్తుత ఎమ్మెల్యే సురేంద్రబాబు అయినా చొరవ తీసుకొని మా రహదారిని బాగు చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు గోవిందప్ప, శాంతమ్మ, బోయ తిప్పమ్మ, లక్ష్మీ, శ్రీనివాసులు, భగత్ సింగ్ నాయక్, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం నల్లబొమ్మినిపల్లి గ్రామంలో బళ్లారి నుండి ఉపాధి కోసం వచ్చిన కుటుంబం వాచ్మెన్ మరియు అతని కొడుకును కత్తులతో బెదిరించి అత్త,కోడలిపై అత్యాచారానికి పాల్పడిన దుండ గులను తక్షణమే పట్టుకొని కఠిన శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పొట్టకూటి కోసం వచ్చిన అత్తాకోడళ్లపై సామూహిత అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్రంగా కలచివేసిందని, ఇది అత్యంత బాధాకరమన్నారు. బాధితులకు ప్రభుత్వం తోడుగా నిలబడాలన్నారు. దేశంలో ఇటీవల కాలంలో మహిళలపై అత్యాచారాలు చాలా జరుగుతున్నప్పటికీ నిందితులకు కఠినంగా శిక్షలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలపడానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. అత్త, కోడలిపై ఐదుగురు వ్యక్తులు సామూహిక హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షలు పడేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితలు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇకపై ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడాలంటే జంకేలా ఉండాలని కోరారు.బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని జగదీష్ కోరారు.

అలరించిన బాలికల నృత్యం-ఏఐటీయూసీ

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక గాంధీ కట్ట వద్ద శనివారం విజయ దశ మి సందర్భంగా ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ కైవసం చేసుకున్న తాడిపత్రి వందన నృత్య అకాడమీ బాలికల చేత సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో వినాయకుని, ఈశ్వరుని, నారాయణమూర్తి, అయ్యప్ప స్వామి తదితర వివిధ భక్తి పాటలకు బాలికలు నృత్యం చేసి అందరిని అలరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు, రామాంజనేయులు, రత్నమయ్య మహిళా సంఘం నాయకురాలు సావిత్రమ్మ, జమీలబి ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్, రవికుమార్, రమణ, అబ్రహం, రామకృష్ణ, సంజన, సాలెం రాజు పాల్గొన్నారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 10న రాప్తాడు పోలీసు స్టేషన్ వెనుక 44వ జాతీయ రహదారిపై కారు ఢీకొని తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జోగి లక్ష్మీనారాయణ (40) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఇప్పటికే ఈ ప్రమాదంలో రాప్తాడుకు చెందిన తలారి పోతులయ్య సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందాడు. చికిత్స పొందుతూ మృతి చెందిన జోగి లక్ష్మీనారాయణది అయ్యవారిపల్లి గ్రామం కాగా సెంట్రింగ్ పని చేస్తూ పాలచర్ల గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఈయనకు భార్య లక్ష్మీ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామ సమీపంలోని తోటలో ఆదివారం పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులు బొమ్మనహాల్ పోలీసులు వీరిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ నబిరసూల్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ. 10,850 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిని రాయదుర్గం కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై నబిరసూల్ తెలిపారు.

పల్లె పండుగను జరప్రదం చేయండి

విశాలాంధ్ర-పామిడి: మండల వ్యాప్తంగా ఈనెల సోమవారం (నేడు) జరగనున్న పల్లె పండుగ అను ప్రభుత్వ కార్యక్రమంను జయప్రదం చేయాలని ఆదివారం ఎంపీడీవో తేజోష్ణ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. 14న అనుంపల్లి, దిబ్బసానిపల్లి,నీలూరు, పాళ్యం,రామగిరి, రామరాజు పల్లి. 15న ఎద్దులపల్లి.16న దేవరపల్లి.17న ఖాదర్ పేట.18వ తేదీ కండ్లపల్లి, సొరకాయల పేట,19వ తేదీ ఎదురూరు, గులిమి కొండ్ల కొట్టాల,పాల్యం తాండ, రామగిరి ఎగువతాండ, వంకరాజు కాలువ,20వ తేదీన గజరాంపల్లి, కత్రిమల, కట్టకింద పల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఆద్వర్యంలో పల్లె పండగ కార్యక్రమంను నిర్వహిస్తుంది. ఆయా తేదీల్లో ఆయా గ్రామస్తులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.పంచాయతీ కార్యదర్శులు అందరూ గ్రామ సచివాలయలుపరిశుభ్రతను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ముందుగా మన పంచాయతీ కార్యాలయాలు వాటి పరిసం ప్రాంతాల శుభ్రత పై దృష్టి పెట్టాలన్నారు.చెత్త చెతారం కనిపించకూడదని కార్యదర్శులక ఉక్కుం జారీచేసారు.

అరుకూరు స్టోర్ డీలర్‌గా విజయ్ కుమార్

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని అరవకూరు గ్రామమునందు నూతన స్టోర్ డీలర్గా కే విజయ్ కుమార్ ను నియమించించారు. ఈ సందర్భంగా అరవకూరు గ్రామ టీడీపీ నాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ షాపు నుండి నిత్యవసర సరుకులను ప్రజలకు శనివారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా స్టోర్ డీలర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డీలరుగా నియమించినందుకు పయ్యావుల బ్రదర్స్‌కి గ్రామ టిడిపి నాయకులకు రుణపడి ఉంటామని, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే నిత్య అవసర సరుకులను ప్రజలకు అందేలా చూసుకుంటానని డీలర్ విజయ్ కుమార్ అన్నారు. ప్రజలందరికీ విజయదశమి సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేపట్టారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...ఎమ్మెల్యే శ్రావణి

విశాలాంధ్ర-శింగనమల: జిల్లాలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాల సూచన నేపథ్యంలో గ్రామాల్లోని చెరువులు, చెక్ డ్యాంలు, పంట కాలువల్లో గండ్లు, లీకేజీ లు గురించి సంబంధించిన అధికారులు పరిశీలించి, మరమ్మతులు చేపట్టాలని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు. నీరు పారే కాలువల్లో అడ్డుగా ఉన్న రాళ్లు, వ్యర్థాలు మొదలైన వాటిని తొలగించాలని. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నియోజవర్గ ప్రజలు భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని యల్లనూరు రోడ్ సర్కిల్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద శనివారము విహెచ్పి రాధా కృష్ణ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యత శ్రీరాముడు రావణుని సంహరించిన రోజన్నారు. ఆ రోజు నుండి భారతదేశంలోని ప్రజలు విజయదశమి జరుపుకుంటున్నారన్నారు. శ్రీరాముని, చరిత్ర రామాయణాన్ని లిఖించిన వాల్మీకి మహర్షిని విజయదశమి రోజు హిందూ బంధువులు మరచి పోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి విజయదశమి రోజు నివాళులర్పించాలని హిందువులకు సూచించారు. ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై. రామాంజనేయులు గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్ బిజెపి నాయకులు వీరభద్ర, గంగరాజులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని లిమరుట్ల 2వ కాలనీ కి చెందిన వైసీపీ నాయకుడు ఏ కిల రాము కుమారుడు యశ్వం త్ వివాహం గార్లదిన్నె మండ లం పెనకచెర్లకు చెందిన హేమ సుందర కుమార్తె శిరీషతో ఆదివారం వరుని స్వగృహంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తోపుదుర్తి భాస్కర్ రెడ్డి, ఆలూరు సాంబ శివారెడ్డి, ప్రసన్నాయపల్లి మహానంద రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ గార్లదిన్నె నాయరాయణ రెడ్డి మరియు పలువురు నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

సాగు..తాగు నీటి కోసం వాగ్వాదానికి దిగిన పలు గ్రామాల రైతులు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం లోని హెచ్ ఎల్ సి కెనాల్ కు నీటిని విడుదల చేయడంతో రైతుల సౌకర్యార్థం నార్పల హెచ్ఎల్సీ కెనాల్ కు ఉన్న డిస్ట్రిబ్యూటరీలకు అధికారులు నీళ్లు వదలడంతో నీటి కోసం కూరగానిపల్లి, నడిమి దొడ్డి, వెంకటం పల్లి, గ్రామాల రైతులు 28వ కాలువ వద్ద శనివారం రాత్రి వాగ్వాదానికి దిగారు, తమ పంటలు ఎండిపోతున్నాయని పొలాలకు నీరు కట్టుకొని వదులుతామని, కురగాని పల్లి గ్రామస్తులు మాకు తాగడానికి కూడా నీళ్లు లేవని, నీరు చివరికి పంపాలని, వెంకటం పల్లి గ్రామస్తులు వాదనలకు దిగారు, మా గ్రామం పై నీరు వెళుతున్నా మా పంటలు ఎండిపోతున్నా కూడా నీళ్లు వాడుకోనివ్వరా? అంటూ, వెంకటం పల్లి గ్రామస్తులు వాదనలకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగామారడంతో సమాచారం అందుకున్న సిఐ కౌలుట్లయ్య ఆదేశాలతో నార్పల ఏఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ దేవకుమార్, కానిస్టేబుల్లు అమర్, రాము, నారాయణస్వామి, రాఘవేంద్ర అక్కడికి చేరుకొని రైతులకు సర్ది చెప్పి పంపారు, ప్రస్తుతానికి సమస్య సాధ్యం మనగిందని, గ్రామాల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా మారుతోందని ప్రజా ప్రతినిధులు హెచ్.ఎల్.సి అధికారులు, కల్పించుకొని ఏ గ్రామాలకు ఎంత వాటర్ నీరు వస్తుందో నేటి జగడం లేకుండా గ్రామాల వారీగా సర్దుబాటు చేయాలని పలువురు గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

నూతన వంతెనకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కణేకల్లు టౌన్: కణేకల్‌లో విజయ దశమి సందర్భంగా కణేకల్లు-కలేకుర్తి మధ్య వేదవతి నది గుండా నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 40 కోట్ల రూపాయల నిధులు న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) ద్వారా ప్రతిపాదించామని, అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లలేదని విమర్శించారు. ఇప్పటి పరిస్థితుల ప్రకారం ఆప్రాజెక్టు ఖర్చు రూ.48 కోట్లుగా పెరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, సీఎం,ఆర్థిక శాఖ మంత్రి, ఆర్ అండ్‌బి శాఖ మంత్రి ఈప్రాజెక్టును సానుకూలంగా స్వీకరించినట్టు చెప్పారు. బ్రిడ్జి నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో పూర్తి చేయడమే లక్ష్యమని, ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలిగేలా చేసే బాధ్యతను తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే కాలవ జన్మదిన వేడుకలను మండల తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులతో కలిసి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుకున్నారు. ఈ కార్యక్రమంలో కలేకుర్తి లాలెప్ప, సుదర్శన్, ఆనంద రాజులు, వేలూరు మరియప్ప, బీటి రమేష్, మిల్ చంద్రశేఖర్ గుప్తా, చాంద్ భాషా, నాగభూషణం, ఎల్ఐసి గోపాల్, అనిల్, వెంకటేశులు చౌదరి, అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జేయన్టీయూలో కలెక్టర్.. ఎస్పీల పర్యవేక్షణలో మద్యం దుకాణాల లాటరీ

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అధికారంలోకి వచ్చాక తీసుకొచ్చిన మద్యం నూతన విధానంతో మద్యం దుకాణాల నిర్వహణ ప్రైవేటు వారికి ఇచ్చారు. ఈ మేరకు టెండర్లు ఆహ్వానించారు. అనంతపురం జిల్లాలో మొత్తం 136 మద్యం దుకాణాలకు టెండర్లు పిలిచారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో 136 దుకాణాలకు 3261 దరఖాస్తులు అందాయి. ఒక్కో షాపుకు రెండు లక్షల చొప్పున డిడి రూపంలో రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన 3261 దరఖాస్తులకు చెల్లించిన మొత్తం రూ. 65 కోట్ల 22 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకురింది. వీటికి సంబంధించి సోమవారం (14వ తేదీన) జేయన్టీయూ నందు లాటరీ పద్ధతి ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో మద్యం టెండర్ల కోసం అవసరమైన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఎస్పీ భద్రత ఏర్పాట్లను, లాటరీ నిర్వహించే ప్రదేశాన్ని, పార్కింగ్ స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం మద్యం టెండర్లకు సంబంధించి ఓపెన్ లాటరీ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. లాటరీ విధానం సజావుగా జరిగేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, ఎస్సై జాకీర్ హుస్సేన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం ప్రశాంతంగా ఉండటమే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అనంతపురం జిల్లా కేంద్రం ప్రశాంతంగా ఉండటమే లక్ష్యంగా పనిచేయాలని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఎమ్మెల్యేతో డీఎస్పీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో.. అలాగే అక్కడున్న సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ... జిల్లా కేంద్రం కాబట్టి ఇక్కడికి అన్ని ప్రాంతాల వారు వస్తుంటారని.. ప్రధానంగా వారు ప్రశాంతత కోరుకుంటారని అన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేయాలన్నారు. కక్షలు, కార్పన్యాలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు ఇక్కడ తావు లేదన్నారు. ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛగా పనిచేయవచ్చని... మా నుంచి పూర్తిస్థాయి సహకారం ఉంటుందన్నారు. శాంతిభద్రతల విషయంలో మాత్రం రాజకీయాలు పార్టీలు అసలు చూడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డీఎస్పీ కి సూచించారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయదుర్గం లోని కాల్వ శ్రీనివాసులు నివాసంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూల మాలలు వేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, సీనియర్ నాయకుడు నాగల్లి రాజు, మోహనరెడ్డి, డొడగట్ట రామంజినీ, శ్రీరాముల, మాకాశి వెంకటేష్, ఓబులాపురం మాజీ సర్పంచ్ వెంకటేష్, తయప్ప, బించే బసప్ప, మహేష్, బోయనాగ, తిప్పేస్వామి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం పుట్టిన రోజు సందర్భంగా బొమ్మనహాళ్ టీడీపీ నాయుకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాయదుర్గం వేల్లి కాలవ శ్రీనివాసులు సమక్షంలో దర్గాహోన్నూరు మాజీ సర్పంచ్ కేశప్ప ఆధ్వర్యంలో 60 కేజీల కేకు కట్ చేశారు. టీడీపీ సీనియార్ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యాక్షులు కేశవ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బాల రాంరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు యర్రగుంట్ల వెంకటేశులు, టీడీపీ నాయకులు ముల్లంగి నారాయణస్వామి, అప్పరావు,మాలపాటి ధనంజయ, కొత్తపల్లి మహేంద్ర, పయ్యలవూల్ మోహన్, పయ్యావూల్లా అనిల్, నవీన్,, గ్యాస్ గోమిందు, కావలి రాము, రవిచంద్రసాగర్,మల్లీదు శీన, సొల్లాపురం బాబు, మాజీ ఎంపీటీసీ ఆనంద్, రామస్వామి, కె.పి వన్నూరు స్వామి, వివిల్ రామాంజనేయులు, ముక్కన్న,ప్రభు, శ్యామలాదేవి, షణ్ముఖయ్య స్వామి, మహమ్మద్ రఫీ నాగరాజు కుమ్మరి వన్నూరప్ప తదితరులు కాలవ శ్రీనివాసులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ రహదారి మరమ్మత్తులు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంగాంధీ కూడలి వద్ద సమీపంలో రోడ్డు గుంతల పడి సరిగ్గా లేనందున ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ సూచన మేరకు గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎం కె చౌదరి, చికెన్ సీన,లక్ష్మణ్ చౌదరి, రాజా,ప్రతాప్ గుత్తి నుండి బళ్లారి వైపు వెళ్లే హైవే రోడ్డును పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బంది కలుగకూడదని గుంతలు పడిన రోడ్లను జెసిబిలతో ద్వారా మరమ్మత్తులు చేయించారు.

క్రికెట్ పోటీల విజేత తాడిపత్రి

విశాలాంధ్ర-తాడిపత్రి: అనంత ప్రీమియర్ లీగ్ అండర్-15 క్రికెట్ పోటీల్లో తాడిపత్రి అండర్ 15 జట్టు గెలుపొందిందని తాడిపత్రి ఆర్డిటి క్రికెట్ కోచ్ భార్గవ్ చెప్పారు. ఈ సందర్భంగా క్రికెట్ కోచ్ భార్గవ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారము తాడిపత్రి అండర్ 15 జట్టు, ఆత్మకూరు అండర్ 15 జట్టు తలపడ్డాయి. సీనియర్ క్రికెటర్ చక్రధారి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. మొదట టాస్ గెలిచిన ఆత్మకూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 121 పరుగులకు 26.1 ఓవర్లలో ఆలౌట్ అయినది. తాడిపత్రి జట్టులోని ఆదిత్య 5 వికెట్లు సాధించాడు. జిలాన్ 3వికెట్లు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన తాడిపత్రి జట్టు 122 పరుగులు సాధించింది. తాడిపత్రి జట్టులోని బురానుద్దీన్ 29 పరుగులు, లిఖిత్ కుమార్ రెడ్డి 23 పరుగులు, అభిరామ్ 22 పరుగులు సాధించారు. తాడిపత్రి జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించి, గెలుపొందిన తాడిపత్రి జట్టుకు ఏటిఎల్ లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు, ఆత్మకూర్ కోచ్ రఫీ అభినందనలు తెలిపారు.

దాడిలో గాయపడ్డ కార్యకర్తకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఉరవకొండ: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల దాడిలోగాయపడిన ఉరవకొండ పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త గందోడి మారేశ్‌కు వైసీపీరాష్ట్ర పార్టీ రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి సహకారంతో వచ్చిన చెక్కును ఆదివారం ఉరవకొండలో వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాకెట్ల అశోక్ కుమార్ బాధితులకు అందజేశారు. వైసీపీ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు,హరి, రామిరెడ్డి లు పాల్గొన్నారు.

తప్పు చేసిన ప్రభుత్వ సిబ్బందిపై చర్యలు తీసుకోరా..!
తనిఖీలు నామ మాత్రమేనా..!!

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది సక్రమంగా పనిచేయలేదని, తెలిసినా అటువంటి వారిపై చర్యలకు ఎందుకు ఉపక్రమించలేదో, ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోందని, గుసగుసలాడుతున్నారు, కొర్రపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మిక తనిఖీకి వెళ్ళినప్పుడు ప్రిన్సిపల్ అక్రమాలకు పాల్పడిందని రుజువైనను ఇంతవరకు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసినప్పుడు రాత్రింబవళ్లు రోగులకు వైద్యం అందించాలని సూచించినా, రాత్రి సమయాల్లో డాక్టర్లు లేక రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడం, శింగనమల నియోజకవర్గం కేంద్రంలోఅంగన్వాడి కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు, అందించు ప్రభుత్వ కోడిగుడ్లు కిరాణా షాపుల్లో అమ్ముతున్నా అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని,నార్పల ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న నర్స్ భర్త ఇంజక్షన్ వేసి మనిషి చనిపోయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, డి ఎం హెచ్ ఓ ప్రజలకు ఏమాత్రం మేలు చేస్తున్నాడో అర్థం అయిపోతోందని, ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు దుమ్మా కొట్టడం గమనించిన ప్రజాప్రతినిధులు వారిపై వేటు వేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తోడ్పాటు అందించాలని ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు వంట నూనెలు

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రస్తుతం మార్కెట్‌లో వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో టీడీపీ ప్రభుత్వం తక్కువ ధరలకే వంట నూనెను విక్రయిస్తున్నామని మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పరిటాల సునీత నేతృత్వంలో మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి సూచనతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో రేషన్ కార్డుదారులకు రూ.110కే పామోలిన్, రూ.124కే సన్ ఫ్లవర్ అయిల్ పంపిణీ చేశారు. వంటింటి మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంట నూనెలను తక్కువ ధరకు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్డీటీ జ్యోతి, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు తలారి శివ, స్టోర్ డీలర్ అధ్యక్షులు దండు నరేంద్ర, డీలర్లు వరికూటి రవి, మద్దిలేటి, నాయకులు ఆంజనేయులు, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా హంపాపురం గ్రామంలో దసరా పండుగ రోజు హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హంపాపురం జయప్ప, నంబూరు నాగరాజు ఉన్నారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, అక్టోబరు 2024

సామూహిత అత్యాచార నిందితులు పోలీసుల అదుపులో..

24 గంటలు గడవకనే నిందితులను పట్టుకున్న పోలీసులు
అదుపులో అత్యాచారం నిందితులు.. గంజాయి బ్యాచ్‌గా అనుమానం
నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు సమాచారం
కేసును సవాల్‌గా తీసుకొని మరీ పురోగతి సాధించిన ఎస్పీ రత్న
ఫలించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న శ్రమ

ఘటనా స్థలిని పరిశీలించిన ఎస్పీ

చిలమత్తూరు మండలం నల్లబొమ్మాయపల్లి సమీపంలో అత్తాకోడలిపైసామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన నింది తులను త్వరలోనే అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. అత్యాచార ఘటన ప్రాం తాన్ని ఎస్పీ శనివారం పరిశీలించారు. ఈఘటనపై ఎస్పీ సీరియస్‌గాతీసు కున్నారు. పోలీసు అధికారులతో ఘటన వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిందితుల కోసం పోలీ సు ప్రత్యేక బృందాలు ఏర్పాటుతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ చెప్పారు.

విశాలాంధ్ర – శ్రీసత్య సాయి : విజయదశమి రోజున రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన అత్తా కోడలిపై సామూహిక అత్యాచారం ఉదంతంలో నలుగురు నిందితులను శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పండుగ పూట ఆనందంగా గడపాల్సిన ఇంట మగవారిని మారణాయుధాలతో బెదిరించి, అత్తా కోడలిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం లో వెలుగు చూసింది. తెలతెలవారుతుండగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు.
ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలంగా మారడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సీరియస్‌గా తీసుకున్నారు. దీంతో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఈ కేసును సవాల్ గా తీసుకొని ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఘటన జరిగి 24 గంటలు గడవకనే నిందితులను గర్తించారు. మొత్తం ఐదుగురు నిందితులు ఘటనలో పాల్గొన్నట్లు భావిస్తున్న.. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారిలో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు అత్యంత సన్నిహిత వర్గాల బోగట్టా.

పోలీసుల అదుపులో అత్యాచార నిందితులు

సామూహిత అత్యాచారానికి పాల్పడిన నిందితులను 24 గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల బోగట్టా. అత్యాచారానికి పాల్పడింది ఐదుగురు. అందులో ముగ్గురు మైనర్లు ఉన్నట్లు సమాచారం. నిందితులను రహస్య ప్రదేశానికి తరలించి పోలీసులు తమదైన శైలిలో విచారించిన పోలీసులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. పట్టుబడిన నిందితులు హిందూపురానికి చెందిన వారు కాగా, వారంతా గంజాయి బ్యాచ్‌గా భావిస్తున్నారు. వీరంతా పలు కేసుల్లో నిందితులుగా ఉండి, జైళ్లకు కూడా వెళ్ళొచ్చారని పోలీసుల విచారణలో తెలినట్లు సమాచారం. సోమవారం మీడియా సమావేశంలో నిందితులను ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి సవాల్‌గా తీసుకొని నిందితులను 24 గంటల్లోనే గుర్తించి పట్టుకున్న ఎస్పీ రత్న, ప్రత్యేక బృందం కృషిని అందరూ అభినందిస్తున్నారు.

సామూహిక అత్యాచార ఘటనపై మిన్నంటిన నిరసనలు

నిందితులను కఠినంగా శిక్షించాలి- ప్రభుత్వం బాధితులకు అండగా నిలవాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో హిందూపురం స్టేషన్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర -హిందూపురం: సామూహిక అత్యాచారం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశఅరు. తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద సీపీఐ నాయకులు, కార్యకర్తలు చిలమత్తూరు ఘటనను నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లిలో అత్తా కోడలిపై సామూహిక అత్యాచారం చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇటీవల కాలంలో మహిళలపై అత్యాచార ఘటనలు నిత్యం ఏదోక ప్రాంతంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయని ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో పాలక ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ పూర్తిగా వైఫల్యంతోనే ఇలాంటి వాటికి నిందితులు తెగబడుతున్నారని తూర్పారబట్టారు.ఇలాంటి ఘటనలకు పాల్పడిన నిందితులపై కఠిన చట్టాలు అమలుచేయక పోవడంతోనే పునరావృతమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యాచారానికి పాల్పడాలంటే భయపడే విధంగా శిక్షను అమలు చేసి తీరాల్సిందేనని ప్రభుత్వాన్ని కోరాఉ. పొట్టకూటి కోసం వచ్చిన బాధిత కుటుంబాన్ని ఆదుకొని, వారికి అండంగా నిలబడి ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాదేనన్నారు.లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పూను కుంటామని వేమయ్య యాదవ్ హెచ్చరించారు. ఈధర్నాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, సీపీఐ హిందూ పురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, పట్టణ కార్యదర్శి మారుతిరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, సీపీఐ నాయకులు సమీవుల్లా, గంగాధర్,కమల్‌భాష, చాంద్‌బాష, లింగప్ప, ఆర్.శివ, నాగేంద్ర, జిలాన్‌ఖాన్, ఏఐటీయూసీ నాయకులు సురేష్, ముత్యాలప్పలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర–ముదిగుబ్బ: చిలమత్తూరు మండలంలో కూలి పనులు చేసుకుంటున్న అత్తకోడళ్ళపై సామూహిత అత్యాచారానికి పాల్పడిన కామాంధులను తక్షణమే కఠినంగా శిక్షించాలని సీపీఐ నాయకులు, ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు విలేకరు లతో మాట్లాడుతూ బ్రతుకుతెరువు కోసం కర్ణాటక రాష్ట్రం నుంచి చిలమత్తూరు మండలానికి వచ్చిన, అత్త,కోడళ్ళ పై కొంత మంది దుండగులు అత్యాచారానికి పాల్పడడం హేయ మైన చర్యని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం ఈ సంఘటనపై విచారణ జరిపించి ఈ దారుణానికి పాల్ప డిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు నివారించడానికి ఇప్పటికే ప్రభుత్వాలు నిర్భయ, దిశా, లాంటి చట్టాలను తెచ్చినా నేటికీ ఇలాంటివి కొనసాగుతుండడం దురదృష్టకరమని వారు విచారణ వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగ కుండా మరింత కఠిన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ నాయకులు చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు హెూటల్ తిప్పయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర –చిలమత్తూరు: సామూహిత అత్యాచారానికి పాల్పడిన దుండగులను గుర్తించి.. వారిని కఠినంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీసు అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్య.కా.స.జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని టేకులోడు పంచాయితీ నల్లబొమ్మలపల్లి దగ్గర ఉన్న ఆర్ ఎన్ పరిశ్రమలో సాముహిక అత్యాచారానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. యాజమాన్యం ట్రైనింగ్ తీసుకున్న సెక్యురిటీ గార్డులను నియమించల్సి ఉన్నా అలా చేయలేదు. సరైన భద్రత ఉన్నప్పుడే కార్మికులను కూలీలను పరిశ్రమ వద్ద ఉంచుకోవాలి.కాని ఈ పరిశ్రమ యాజమాన్యం అలాంటి బాద్రత కల్పించలేదు.యాజమాన్యంపై కేసు నమోదు చేసి. మండలంలోని అనేక పరిశ్రమల వద్ద ఇలాంటి పరిస్థితి ఉంది.వాటిని పరిశీలన చేసి భద్రత, రక్షణ ప్రమాణాలు పాటించేలా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, లక్ష్మి నారాయణ, చెన్నెకొత్తపల్లి లింగన్న, మంజునాథ్, నరసింహ, మంజు తదితరులు పాల్గొన్నారు.

సామూహితక అత్యాచార ఘటనపై ఉమ్మడి శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అందులో భాగంగా సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో హిందూపురం పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. అత్యాచార నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చట్టాలు అమలు చేసి, ఇలాంటి ఘటనలకు పాల్పడాలంటే వారి వెన్నులో వణుకు పుట్టేలా శిక్ష అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా నిలవాలని వేమయ్య యాదవ్ కోరారు.

అర్ధరాత్రి అత్తా కోడళ్లపై అత్యాచారం

విశాలాంధ్ర–చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని టేకులోడు పంచాయితీ నల్ల బొమ్మనపల్లి సమీపంలోని పరిశ్రమలో దారుణం చోటు చేసుకుంది. నిర్మాణంలోని పేపర్ మిల్లులో వాచ్మెన్ కుటుంబంలో అత్తా కోడళ్ళపై అర్ధరాత్రి అత్యాచారం జరిగింది.3 ద్విచక్ర వాహనాల్లో ఐదుగురు గుర్తు తెలియని దుండగులు ఒక్కసారిగా పేపర్‌మిల్ వద్దకు వేటకుడవలతో బెదిరించి అత్తా కోడళ్ళపై హత్యాచారం చేశారు. భర్తలు ఉన్నప్పటికీ వారిని బెదిరించి ఇద్దరు దుండగులు బయటకు తీసుకెళ్లి మిగతావారు అత్యాచార యత్నానికి పాల్పడ్డారు. నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్లులో ఐదు నెలల క్రితం కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా నుండి ఉపాధి కోసం మహమ్మద్ హుస్సేన్ కుటుంబం వచ్చింది. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలోని పేపర్ పరిశ్రమలో చుట్టుపక్కల ఎవరూ లేరన్న సమాచారంతో ఈ దారుణానికి దుండగులు ఒడిగట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ రత్న సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ దారుణ ఘటనకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని మీడియాకు వివరించారు ఎస్పి రత్న.

బాధిత కుటుంబాన్ని ఫోన్ ఎమ్మెల్యే పరామర్శ

ఈ విషయంపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మహిళలపై అత్యాచారం జరిగిందన్న సమాచారంతో ఫోన్‌లో బాధితులకు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

పేరు కే 24 గంటలు ఆసుపత్రి..రోగులకు అందని అత్యవసర సేవలు

విశాలాంధ్ర–ఆగళి: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కేవలం 24 గంటలు ఆసుపత్రి అని పేరుకే మాత్రమేనని రోగులకు అత్యవసర సేవలు ఎ మాత్రం అందడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివారం వస్తే చాలు ఆసుపత్రి కి సెలవు గా ప్రకటిస్తున్నారు. ఎ ఒక్కరూ కూడా సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శనివారం ఉదయం 8:30 ప్రాంతంలో బొమ్మరసనపల్లి గ్రామానికి చెందిన మురళి కృష్ణ అనే యువకుడు ద్విచక్ర వాహనం ప్రమాదం లో కాలుకు బలంగా రక్త గాయాలయి ఆసుపత్రికి రాగా ఆ సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ ఒక్కరు కూడా లేకపోవడంతో అరగంటకు పైగా రోడ్డుపై నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సిబ్బంది అందుబాటులో ఉంటారని తర్వాత రాత్రి పూట ఉదయం పూట వైద్యాసిబ్బంది అందుబాటు ఉండడం లేదని అరవిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవలం 24 గంటలకు పేరుకు మాత్రమే నని అత్యవసర సేవలకు ఏమాత్రం చికిత్సలు అందడం లేదని తెలియజేస్తున్నారు. దీంతో కర్ణాటక ప్రాంతంలోని శిర కు వెళ్లి వైద్య చికిత్సలు పొందుతున్నారని అంటున్నారు. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతంలో కూడా ఆశా కార్యకర్తలతోనే వైద్య సేవలకు సంబంధించిన సర్వేలు చేయిస్తున్నారని గ్రామీణ ప్రాంత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలకు ఏమాత్రం అందుబాటులో ఉండడం లేదని తెలియజేస్తున్నారు. ఆగళి మండలంలో మెరుగైన వైద్య సేవలు అందడానికి ఉన్నతాధికారులు ప్రజాప్రతినిదులు దృష్టి సారించాలని మండల ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి

విశాలాంధ్ర–చిలమత్తూరు: రోడ్డు ప్రమాదంలో ఆదివారం జింక మృతి చెందింది. అటవీ అధికారులు తెలిపిన వివరాల మేరకు 44వ జాతీయ రహదారిలో కొడికొండ చెక్ పోస్ట్ సమీపంలోని జువారి ఫ్యాక్టరీ ముందు జింక రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే జింక మృతి చెందినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అయితే ఆహారం కోసమే వివిధ పొలాల్లోకి వెళ్లడానికి వచ్చి ఈప్రమాదం చోటు చేసుకుందని అటవీ అధికారులు తెలిపారు. జరిగిన సంఘటనానికి వెళ్లి పరిశీలించి మృతి చెందిన దీంతో పిల్లను పోస్టుమార్టం నిమిత్తం అటవీ అధికారులు తీసుకెళ్లినట్లు సమాచారం.

యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం అమడగూరు యూత్ అసోసియేషన్ తరపున ప్రతి ఏటా గ్రామీణ మారుమూల ప్రాంతంలో యూవతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొని యూత్ అసోసియేషన్ తరపున చాలామంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ, యూవతలో సమాజం పట్ల గౌరవం, సేవా భావం నింపుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. తెలుగు యూవత అధ్యక్షులు శ్యాం బాబు అసోసియేషన్ కి నగదు రూపంలో బహుమతులు అందజేశారు.

గొల్లపల్లి రిజర్వాయర్ లోకి పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర–పెనుకొండ: మండల పరిధిలోని గొల్లపల్లి రిజర్వాల్లోకి ఆదివారం హిందూపురం మండలం లింకంపల్లి గ్రామానికి చెందిన హానిస్ ఖాన్(42)కుటుంబ సభ్యులు స్నేహితులతో కలసి గొల్లపల్లి రిజర్వాయర్ కి వచ్చారు. పొరపాటున కాలు జారి రిజర్వు రిజర్వాయర్ లోకి పడడంతో అక్కడ ఉన్న స్నేహితులు కుటుంబ సభ్యులు కాపాడే లోపల మరణించినట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై కియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నట్లు శవపరీక్ష నిమిత్తం శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గొల్లపల్లి రిజర్వార్‌లో పడి యువకుడు..

విశాలాంధ్ర–పెనుకొండ : మండల మండల పరిధిలోని గొల్లపల్లి రిజర్వాయంలో ఆరుగురు స్నేహితులతో కలసి ఈతకోసమని వెళ్లి అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి(19) నీటిలో మునిగినట్లు మరియు అతనిది మృతదేహం కానీ కనపడలేదని స్నేహితులు తెలిపిన వివరాల మేరకు పెనుకొండలోని అగ్నిమాపక సిబ్బంది కియా పోలీస్ సిబ్బందితో వెతికిన దొరకలేదని తండ్రి కృష్టారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కంట్రోల్ రూము పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర–గుడిబండ: బంగాళాఖాతంలో ఏర్పడినఅల్పపీడనంతో భారీ వర్షాలు సంబవించునని ప్రభుత్వం ఆదేశాలతో గుడిబండ తహశీల్దార్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పెనుగొండ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ పర్యటించి కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 62815 13390 తెలపాలని సూచించారు.వారివెంట డిప్యూటీ తహశీల్దార్ రాం భూపాల్ రెడ్డి, వీఆర్వో లు శివమ్మ,రాజు, నేత్రావతి దీపారాణి లు పాల్గొన్నారు.

ప్రాచీన సాంప్రదాయాలు కాపాడుదాం

విశాలాంధ్ర–కొత్తచెరువు: ప్రాచీన సాంప్రదాయాలను ప్రతిఒక్కరూ ఆచరించి కాపాడుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. విజయదశమి పండుగ సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ముగింపు ఉత్సవాలలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆయనకు ఆర్యవైశ్యులు ఘనంగాసన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనవాయితీగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయని, ఆలయాలలో ప్రత్యేక పూజలు భక్తులు ప్రజలు నిర్వహించుకోవాలన్నారు. పెద్దమ్మ ఆలయంలో కొత్తచెరువుమ్మ ఆలయంలో ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. శనివారం రాత్రి గ్రామంలోని పుర వీధుల గుండా అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు వెంకట్ నారాయణ, ప్రకాష్, నాగేంద్ర, ప్రభాకర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ పోటీల్లో ధర్మవరం జట్టు విజయం

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ఆర్డిటి క్రికెట్ మైదానం లో ఆర్ డి టి నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్ లో భాగంగా ధర్మవరం నార్పల అండర్–15 బాలురజట్టు, ధర్మవరం అండర్–15 బాలుర జట్టు తలపడగా ధర్మవరం జట్టు 41 పరుగుల తేడాతో విజయం సాధించిందని కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత ఇందులో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ధర్మవరం జట్టు 40 ఓవర్లలో 211/9 చేసింది.ధర్మవరం జట్టులోని కార్తీక్ 67,తేజ 53 పరుగులతో సత్తా చాటా రు అని తదుపరి నార్పల జట్టు బౌలర్ సాయి 4 వికెట్లు కాగా అనంతరం బ్యాటింగ్‌కి దిగిన నార్పల జట్టు 32.4 ఓవర్లలో 170/10 పరుగులు చేయడంతో ధర్మవరం జట్టు 41 పరుగుల తేడతో విజయం సాధించింది అని తెలిపారు. నార్పల జట్టులోని చిరంజీవి 51 పరుగులు చేసాడు అని,ధర్మవరం జట్టులోని లోకనాథ్ 4 వికెట్లు, సాంబశివ 3 వికెట్లు సాధించారని తెలిపారు. విజేత జట్టు సభ్యులను అభినందనలతో ముంచెత్తారు.

నేడు పల్లె పండుగ కార్యక్రమం

విశాలాంధ్ర–కొత్తచెరువు: ఈనెల 14న సోమవారం కొత్తచెరువు, కెలోచర్ల లో పల్లె పండగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో నటరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నా న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి మండలానికి రూ. 3.50 కోట్లను విడుదల చేసిందని, ఈ పనులను వారు ప్రారంభిస్తారన్నారు.అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర–ఓబుళ దేవర చెరువు: ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి డీయస్సీ పరీక్షకు ఉచిత శిక్షణ, భోజన వసతికి ఆన్లైన్ దరఖాస్తులు స్వకరిస్తున్నట్లు కదిరి సాంఘిక సంక్షేమ శాఖ సహయ అధికారి రెడ్డి బాలాజీ ప్రకటనలో తెలి పారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో ఈనెల 21 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో చేపట్టిన కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అశ్వ వాహనంపై దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

విశాలాంధ్ర–కదిరి: ప్రహ్లాద సమేత స్వయంభూగా వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆ శుభాకాంక్షలు భక్తులకు దర్శనమిచ్చారు. దశరా శరన్నవ రాత్రి ఉత్సవములు విజయదశమి పండుగ సందర్భంగా ఉత్సవమూర్తులను (వసంతవల్లభుల స్వామి) శమి పూజ మండపము వద్దకు విచ్చేసి,అక్కడ శమి పూజ మండపము వద్ద శమివృక్షము, ఆయుద పూజ, అస్థాన సేవ పూజ కైంకర్యములు పూర్తి అయిన తర్వాత స్వామి వారు విశేష పుష్పాలంకరణో ఆశ్వవాహనముపై గ్రామోత్సవముగా భక్తులకు దర్శనము ఇస్తూ తిరు మాడ వీధుల్లో ఉత్సవము వైభముగా నిర్వహించారు. ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాదికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి, ఉభయదారులు, దేవస్థానం సిబ్బంది,భక్తులు విశేషంగా పాల్గొన్నారు. పోలీసు అధికారులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ సీనియర్ జూనియర్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు పండ్లను అందజేశారు. అనంతరం వైసీపీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ధర్మవరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి, తన సత్తా నిరూపించారని తెలిపారు. ఓటమి పాలు అయినా కూడా నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా కృషి చేస్తారని తెలిపారు.కార్యక్రమంలో బడన్నపల్లి నరసింహులు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బాల్ రెడ్డి, జెసిబి రమణ, సుభాహాన్, వడ్డే బాలాజీ, చౌడప్ప, దేవరకొండ రమేష్, రాఘవ, అంజి, రామాంజనేయులు, హరి, మల్లికార్జున, రమేష్, వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, చందు తదితరుల నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన దేవిశరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరణ్య రాత్రుల మహెూత్సవ వేడుకలు ఈవో వెంకటేశులు, భక్తాదులు, అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారు 10వ రోజున గ్రామోత్సవ అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, భక్తాదులు నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. 10వ రోజున అమ్మవారు విజయ దుర్గ దేవి అలంకరణ గావించి, భక్తతులకు దర్శనమిచ్చారు.పట్టణములోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధిలో) గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయములో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలో 10వ రోజు విశ్వరూప అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, అర్చకులు రాజేష్ ఆచార్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.కొత్తపేటలో గల టీచర్స్ కాలనీలో శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలు ఆలయ కమిటీ, ఆధ్వర్యంలో పదవ రోజు అమ్మవారు విజయ దుర్గా దేవి అలంకరణలో భక్తాదుల కు దర్శనం ఇచ్చారు.సాలే వీధిలో గల పుట్లమాంబ దేవి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారు దేవి 10వ రోజు నిజ స్వరూప (వెండి కవచ) అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గిర్రాజు ప్రసాద్, గిర్రాజు నగేష్, కోటమ్ రవి తదితరులు పాల్గొన్నారు.శివానగర్, కేశవ నగర్ లలో వెలసిన శ్రీ విజయ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవ రాత్రుల మహెూత్సవ వేడుకలు లో భాగంగా అమ్మవారు భాగంగా 10వ రోజు విజయ చౌడేశ్వరి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర–రొళ్ల: రానున్న మూడు రోజుల నుండి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ సూచించారు.ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ద్వారా అందిన సమాచారం మేరకు రానున్న మూడు రోజులు అత్యధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో ఆనంద్ కుమార్ సూచించారు.విద్యుత్ స్తంభానికి ప్రజలు దూరంగా ఉండాలని,పాతబడిన ఇళ్లలో ఉండకుండా దగ్గర్లో ఉన్న స్కూల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలన్నారు పిడుగు పడే ప్రమాదాలు ఉందని ప్రజలు గమనించి చెట్ల కింద ఆరు బయట ఉండకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండి జాగ్రత్తలు పాటించేలా చూడాలని సిబ్బందిని సూచించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి,వీఆర్వోలు రంగనాథ్, నరసింహమూర్తి, వేణుగోపాల్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

పుట్టపర్తి: రానున్న రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి తెలిపారు. ఆదివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు వారి కేంద్రంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు వర్షాకాలంలో కారే విధంగా ఉంటే ఈ మూడు రోజులు పాటు కేంద్రాలను నడపొద్దు అన్నారు. అంగన్వాడి కేంద్రాలు పడిపోయే విధంగా ఉంటే వాటిని వేరే కేంద్రాలకు మార్చాలన్నారు. రెండు రోజులపాటు చిన్న పిల్లలు తలకు టోపీ ధరించే విధంగా మరియు పిల్లలను చలిగాలులో తిప్పరాదన్నారు. పిల్లలను వెచ్చగా ఉండే ప్రాంతాలకు చేర్చాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చలిగాలులు కేంద్రాలలోకి రాకుండా చూడాలన్నారు. గర్భవతులు, బాలింతలు చలిగాలులకు బయటకు రాకుండా చూసే బాధ్యత కార్యకర్తలు చూసుకోవాలన్నారు. పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చూసుకోవాలని ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి కోరారు.

అప్పుల బాధ భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర–ధర్మవరం: సిద్దయ్య గుట్టకు చెందిన సి.శ్రీనివాసులు (40) కొన్నేళ్ళుగా మెడికల్ ఏజెన్సీతో పాటు మందుల షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు.కొన్నినెలలుగా వ్యాపారం సరిగా జరగకపోవడంతో వ్యాపారాభి వృద్ధికి రూ.6 లక్షల వరకు అప్పులు తెచ్చారు. అప్పులకు సరైన వ్యాపారం జరగక పోవడంతో, అప్పుల వాళ్లకి సమాధానం ఏమి చెప్పాలో తెలియక ఈనెల 13న ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకొని మృతి చెందాడు. వివరాలకు వెళితే మృతుడు శ్రీనివాసులు మందులు షాపు నడుపుకుంటూ, భార్య భువనేశ్వరి గృహిణిగా ఉండేది. వీరికి ఆరేళ్ళు, మూడేళ్ల ఇద్దరు కూతుర్లు కూడా కలరు.ఈనెల 13న ఉదయం 11 సమయంలో భార్య మండల పరిధిలోని సంగమేశ్వరం గుడికి పిల్లలతో పాటు వెళ్ళింది. భర్తను కూడా రమ్మని తెలుపగా, నాకు వేరే పని ఉందని మీరు వెళ్లండని తెలిపాడు. భార్య పలుమార్లు భర్తకు ఫోన్ చేస్తే ఫోను లిఫ్ట్ చేయలేదని తెలిపింది. చివరకు శనివారం సాయంత్రం ఇంటికి చేరుకోగా కిటికీలోనుంచి ఉరి వేసుకున్న దృశ్యాన్ని చూసి చుట్టుపక్కల వాళ్లకు పిలిచింది, మృతదేహాన్ని కిందకు దించిగా, అప్పటికే మృతి చెందినట్లు తెలుసుకున్నారు. సమాచారాన్ని వన్ టౌన్ ఏఎస్ఐ రాజప్రసాద్ కు అందించారు. పోలీసులతో ఏఎస్ఐ ఎక్కడకు చేరుకొని జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అతి చిన్న వయసులోనే ఇలా మృతి చెందడం కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచేసింది. అనంతరం ఎస్ఐ రాజప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు తెలుపుతున్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 14, అక్టోబర్ 2024

బస్టాండ్ ఆవరణంలో దుర్గంధం

విశాలాంధ్ర-కదిరి: కదిరి ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణంలో పెద్ద పెద్ద లైట్లు ఏర్పాటు చేసినప్పటికి రాత్రి అయితే ఆర్టిసి బస్టాండ్ ఆవరణం అంధకారంలో కనిపిస్తుంది. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో చింతచెట్టు సమీపాన, మదనపల్లి, పులివెందుల బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మూత్ర విసర్జనశాలలో నీటి సౌకర్యం లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుండంతో దుర్వాసనను ప్రయాణికులు భరించలేక పోతున్నామని వాపోతున్నారు. బస్టాండ్ ఆవరణంలో ఎక్కడ పడితే అక్కడ మూత్ర, మల విసర్జన చేస్తున్న ఆర్టీసీ అధికారులు పట్టించుకోక పోవడం లేదనే విమర్శలున్నాయి. బస్టాండ్ ఆవరణంలో చాలాచోట్ల ఏర్పాటు చేసిన లైట్లు రాత్రి సమయాల్లో వెలగక పోవడంతో మద్యం ప్రియులు ఆర్టీసీ ఆవరణంలో తాగిన సీసాలను ఎక్కడ పడితే అక్కడ పడి వేయడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతపురం, మదనపల్లి రాయచోటి, పులి వెందుల బస్ స్టాండ్ లో చాలా వరకు విరిగిన కుర్చీలు, తిరగని ఫ్యాన్లు దర్శనం ఇస్తాయి. దీంతో రాత్రి వేళలో ప్రయాణం చేసే ప్రయాణికులకు దోమల బెడద తప్పడం లేదు. రెండు నెలల క్రితం గాలి వానకు అనంతపురం బస్టాండ్ ఆవరణంలో కూలిన చెట్టు, కొమ్మలను ఇంత వరకు తొలగించక పోవడంతో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై పలువురు మండి పడుతున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పై సమస్యల పరిష్కారం చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కృషితో నీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-అగళి : మండలంలోని పి.బ్యాడిగేరా ఇరిగేపల్లి గ్రామల్లో తాగునీటి కోసం తవ్విన బోర్ బావుల్లో పుష్కలంగా నీరు లభ్యమైనాయి. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషి చేశారు. మండలంలోని ఇరిగేపల్లి పి.బ్యాడిగేరా గ్రామల్లో దీర్ఘ కాలికంగా తాగునీటి సమస్య ఉందని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మీ లింగరాజు, నాయకులు మంజు, చరణ్‌లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు. నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ టీడీపీ ఇంఛార్జ్ గుండు మల తిప్పే స్వామి కృషి చేశారని, ఇరిగే పల్లి సర్పంచ్ లక్ష్మి లింగరాజు, టిడిపి యూత్ నాయకులు మంజు, చరణ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీని వాస్, బూత్ ఇంచార్జి మంజునాథ్, హరీష్, ఇరిగేపల్లి టిడిపి కార్యకర్తలు ప్రజలు కృషి చేసారని తెలిపారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్త కుండా 100 బోర్లు వెయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, అందులో భాగంగా పి.బ్యాడి గేరాలో 82వ బోర్ ఇరిగే పల్లిలో, 83 బోర్ బావిని తవ్వించి, దాహం తీర్చడానికి కృషి చేసారన్నారు. ఆయా గ్రామాల్లో బోర్ బావి దగ్గర గంగమ్మకు మహిళలు గంగా పూజ చేశారు.

తుఫాన్ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కదిరి: తుఫాన్ కారణంగా మూడు రోజుల పాటు తుపాన్ కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవ సాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.వేరుశనగ, వరి,ఇతర పంటల పంట కోతలు చేయరాదన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే పంట కోత చేసిన రైతులు పంటను టార్పాలిన్ షీట్ తో కప్పిపెట్టుకోవాలని, గోదాంలలో బద్రపరుచు కోవాలన్నారు. వర్షం పడే సమయంలో చెట్ల కింద ఎవరు ఉండరాదని, ఎక్కడైనా పంటలు నష్టం వాటిల్లితే గ్రామం వ్యవసాయ సహాయకుడు. లేదా మండలం వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.

కొత్తచెరువు: ఈనెల 14, 15, 16వ తేదీలో తుఫాను ప్రభావంతో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ముందస్తుగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాహసిల్దార్ నీలకంఠారెడ్డి తెలిపారు. ఈ వర్షాలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే తాహసిల్దార్ కంట్రోల్ రూమ్ కు 7893240304ఈ నెంబర్ను సంప్రదించ వచ్చున్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదన్నారు. ఈ వర్షాల వలన ఎవరికైనా ఎలాంటి ఆస్తి నష్టం గాని, పంట నష్టం గానే జరిగితే తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎంపీకి ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండలో ఈనెల 17న శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని కోరుతూ హిందూపురం ఎంపీపీ పార్థసారథిని ఆహ్వానించారు. ఆదివారం వాల్మీకి కమిటీ సభ్యులు అనంతపురంలో హిందూపురం ఎంపీ నివాసంలో ఎంపీ పార్థసారథిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శింగనమల: ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన విధంగా రాబోయే నాలుగు రోజులు అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాని, వ్యవసాయ పంటలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలిపారు. వేరుశనగ పంట కోత దశలో ఉన్నందున, పంట కోతను వర్షాలు తగ్గేంత వరకు ఉండాలన్నారు, పంట కోత జరిగి ఉంటే వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టలతో ఎత్తయిన ప్రదేశంలో కప్పి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు భారీ వర్షపాతం కురిసే అవకాశమున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా, మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా మండల స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో చేపట్టాల్సిన యాక్టివిటీలను చేపట్టాలని, ఆయా శాఖల పరిధిలో ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాన్నారు. వర్షాలు వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండకుండా చూడాలని, వర్షాలు వస్తున్నాయని ప్రజలకు తెలియజేయాలన్నారు. విద్యుత్ పోల్స్ పడిపోతే వెంటనే వాటిని పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో మున్సిపాలిటీలలో, మండల స్థాయిలో పూడికతీత చేపట్టేందుకు జెసిబిలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఆయా పీహెచ్సిల పరిధిలో గర్భవతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మూడు వారాలలోపు ప్రసవం అయ్యే వారిని ఆయా మెడికల్ అధికారులు, సిహెచ్ఓలు తనిఖీ చేసేలా చూడాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఒకేసారి భారీ వర్షం కురిస్తే పలు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని, సమస్యలు పరిష్కరించేందుకు, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. రిజర్వాయర్ లను, కాలువలను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, మైనర్ ఇరిగేషన్, హెచ్ఎల్సి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, రెడ్ క్రాస్, పోలీస్, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చూసు కోవాలని, వర్షాలపై అవగాహన కల్పించా లన్నారు. అధికారులం దరూ నిరంతరమూ ప్రముత్తంగా ఉంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మండలాధికారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణం లోని గోరంట్ల తహశీల్దారు కార్యాలయంలో ఆదివారం రాబోవు తుఫాన్, అధిక వర్షాల నేపథ్యం లో అందరూ మండల స్థాయి అధికారులతో పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణ పరపతి సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ శాఖ - అందరూ పంచా యతీ కార్యదర్శుల గ్రామ స్థాయిలో వారి సిబ్బంది తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం, గ్రామ స్థాయి లో రోడ్లు మరియు రహదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టడం. విద్యుత్ లైన్ లు పరిశీలించి వాటిలో ఎక్కడైనా డ్యామేజ్ ఉంటే వాటిని గుర్తించి వెంటనే సరిచేయడం. త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవటం. కలుషిత వ్యాదులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు, వ్యవసాయ శాఖ కోతకు వచ్చిన మొక్కజొన్న వేరుశెనగ పంటలు కి నష్టం వాటిల్లకుంట చర్యలు తీసుకోవాలని తెలిపారు, నీటిపారుదల శాఖ - మండలం లో ని అన్ని చెరువులని తనకి చేసి ఏవైనా మరమ్మత్తులు ఉంటే సరిచేయాలన్నా రు. వైద్య ఆరోగ్యశాఖ - మూడు నుంచి ఏడు రోజుల లోపు ప్రసవం అయ్యే గర్భవతుల వివరాలు సేకరించి, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పరిశీలించి వారికి ఏదైనా ఆరోగ్యకి ఇబ్బంది కలిగితే వెంటనే 108 కి మరియు మెడికల్ ఆఫీసర్‌కి, కంట్రోల్ రూంకి తెలియజేయాలన్నారు. ఈనెల 16 వరకు వర్షాలు భారీగా కురుస్తున్నందున ప్రజలకు గోరంట్ల పట్టణం లోని గుమ్మయ్య గారి పల్లి వద్దగల క్రెడ్స్ పాఠశాల, బూదిలి వద్ద రెండు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని ఏ సమస్య వచ్చినా స్థానిక తహసిల్దార్ దృష్టి తీసుకువచ్చి అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం తాహసిల్దార్ మారుతి తో మండల పరిస్థితులపై చర్చించారు. అలాగే చిత్రావతి పరివాహక ప్రాంతం తో పాటు ఇప్పటికే మరవ పాడుతున్న పాలసముద్రం మల్లాపల్లి చెరువుల వద్ద ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

విశాలాంధ్ర-గోరంట్ల: మండలం లోని మల్లాపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మహమ్మద్ కుమార్తె నిఖాకు హాజరై నూతన వధూవరులను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, మంత్రి భర్త వెంకటేశ్వరరావులు ఆశీర్వదించారు. మంత్రి దంపతులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు



విశాలాంధ్ర- ఆత్మకూరు: ఆత్మకూరు మండలం సనప గ్రామములో అవిలిగొండ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవత శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా ముగిశాయి. దశమి రోజు గ్రామ మెహోత్సవంను అవిలిగొండ వంశస్థులు గ్రామ ప్రజలు అందరూ కలిసి నిర్వహించారు.

స్వామివారికి పంచామృతాభిషేక పూజలు

విశాలాంధ్ర- ఆత్మకూరు: మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ఆదివారం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ, ఆకుపూజలు సామూహిక అర్చన చేశారు. మహానైవేద్యం సమర్పించి మహామంగళహారతి ఇచ్చారు. భక్తుల వ్యక్తిగత ఉపయోగార్థం కుజదోష, కాల సర్పదోష, సర్పదోష నివారణ కొరకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకం, హెూమముకార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బి. బాబు భక్తులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో పదవరోజు అమ్మవారు పెద్దమ్మతల్లి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పట్టణంలో గ్రామసభ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. కమిటీ దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు.సాలే వీధిలో గల అంబా భవాని దేవాలయంలో 10వ రోజు అమ్మవారు స్వర్ణ కవచ అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ నిర్వహణ స్వకుల సాలే సమాజము, స్వకుల సాలే మహిళా మండలి, అంబా భవాని దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.పట్టణములోని యాదవ వీధిలో గల గాయత్రీ దేవాలయంలో 10వ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకలు దాతలు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, వేద మాత గాయత్రీ దేవి ఆలయ కమిటీ వారు నిర్వహించారు.

పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరణ్య రాత్రుల మహోత్సవ వేడుకలు ఈవో వెంకటేశులు, భక్తాదులు, అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారు 10వ రోజున గ్రామోత్సవ అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, భక్తాదులు నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. 10వ రోజున అమ్మవారు విజయ దుర్గ దేవి అలంకరణ గావించి, భక్తతులకు దర్శనమిచ్చారు. పట్టణములోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధిలో) గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయములో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలో 10వ రోజు విశ్వరూప అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, అర్చకులు రాజేష్ ఆచార్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

పట్టణంలోని కొత్తపేటలో గల టీచర్స్ కాలనీలో శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ, ఆధ్వర్యంలో పదవ రోజు అమ్మవారు విజయ దుర్గా దేవి అలంకరణలో భక్తాదుల కు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని సాలే వీధిలో గల పుట్లమాంబ దేవి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారు దేవి 10వ రోజు నిజ స్వరూప (వెండి కవచ) అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గిర్రాజు ప్రసాద్, గిర్రాజు నగేష్, కోటమ్ రవి తదితరులు పాల్గొన్నారు. పట్టణములోని శివానగర్, కేశవ నగర్ లలో వెలసిన శ్రీ విజయ చౌడేశ్వరి దేవి ఆలయంలో శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు లో భాగంగా అమ్మవారు భాగంగా 10వ రోజు విజయ చౌడేశ్వరి దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు..

పట్టణంలోని కెపిటివీధిలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదవ రోజున అమ్మవారు విజయలక్ష్మి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరి రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి తబ్జుల శ్రీనివాసులు, ఆలయ కమిటీ చైర్మన్ విన్ను శ్రీనివాస ప్రసాద్ తో పాటు అనుబంధ సంఘం ఆర్యవైశ్యులు, భక్తాదులో పాల్గొన్నారు. పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ ,కోశాధికారి వెంకటేశులు, (చిట్టి) తదితర సభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల 41 వ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 10వ రోజున అమ్మవారు శాంత కళాదేవి చౌడేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం ఉయ్యాలో సభ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పట్టణంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీ నగర్- రాజేంద్రనగర్ లో గల శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో పదవ రోజున అమ్మవారు రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

పట్టణంలోని కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు పదవ రోజు విజయేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శనచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, ట్రస్ట్ సభ్యులు మెటికల కుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుత్తి రామాంజనేయులు, నాగప్ప, సాగా సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామ్ నగర్ లోని శ్రీ చౌడేశ్వరీ దేవి కట్టవద్ద గల శ్రీ చౌడేశ్వరీ దేవి ఘనంగా దసరా శరన్నవరాత్రుల వేడుకలు జరుపుకున్నారు. పదవ రోజు అమ్మవారు చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకృష్ణ, పూజారి గంగా ప్రసాద్, బాలు పెద్ద వెంకటేష్ రంగయ్య వరదరాజులు, మారుతి కుమార్, చింత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో 33 వ శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అమ్మవారు పదవ రోజున చౌడేశ్వరి దేవి అలంకరణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉయ్యాలో సభ కార్యక్రమాన్ని కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగం ఆదినారాయణ, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, కోశాధికారి లక్ష్మీ నరసింహులు, కమిటీ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు.

పట్టణంలోని పలు ఆలయాల్లో శనివారం ముగిసిపోగా, మరికొన్ని ఆలయాల్లో ఆదివారం ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలు ముగిశాయి. ఇందులో భాగంగా కెపిటి వీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్యులు పట్టణములోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీ, వాసవి మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం తదితర అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు వన మహోత్సవ లో భాగంగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం సీనియర్ పత్రికా సంపాదకులు ఇటికాల శివ రామాంజనేయులు, స్థానిక ఆంధ్రప్రభ విలేకరి గ్రంధి శ్రీనివాసులు, భూ విరాళం ఇచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులను ఘనంగా సన్మానించారు. రామాయణం మహాభారతం ఇతిహాసముల నుండి ప్రత్యేక క్విజ్ ప్రోగ్రాములు గెలుపొందిన వారికి దేవత నాగరాజు నగదు బహుమతులను అందజేశారు. పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 33వ శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి చౌడేశ్వరి దేవి అలంకారణములో పట్టణంలోని పురవీధుల గుండా విద్యుత్ దీప అలంకరణ చే హంస పూల పల్లకి లో ఊరేగించారు.పట్టణంలోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధి)లో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకల్లో భాగంగా 11వ రోజు స్వామి వారిని పారువేట ఉత్సవములో పట్టణములోని పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామి వారు శైనోత్సవ అలంకరణ కార్యక్రమంలో భక్తాదులకు దర్శనమిచ్చారు. అనంతరం సేవాకర్తలను ఘనంగా సన్మానించారు.